# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 17-11-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-11-17 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-11-18 | 2023-11-19 | 2023-11-20 | 2023-11-21 | 2023-11-22 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 10.0 | 24.0 | 14.0 | 30.0 | 25.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.2 | 32.0 | 31.8 | 31.6 | 31.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.0 | 20.9 | 20.8 | 21.2 | 21.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 86 | 85 | 87 | 87 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 65 | 69 | 74 | 78 | 79 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 8 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 65 | 60 | 70 | 65 | 90 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 6 | 5 | 4 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

జిల్లాలో విత్తుటకు తేమ తగినంత వున్న చోట్ల ఆరుతడి క్రింద వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న, వంటి పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

కందిలో కాయతొలుచు పురుగు నివారణగా పూతదశలో క్లోరిపైరిఫాస్ (లేక) క్వినాల్ఫాస్ 2మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1694 (విశిష్ట) వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |
| వరి | • ప్రస్తుతం జిల్లాలో నారుమడులు పోసుకుంటున్న రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • టమోట పంటలో సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫిరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |